ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 14-01-2025 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. నిజామాబాద్ లోని జాతీయ పసుపు బోర్డు - నాణ్యమైన పసుపు రకాలను అభివృద్ధి చేసి, ఎగుమతి చేయడంపై దృష్టి సారిస్తుందని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు.

   ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సాయంత్రం ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఈనెల 16 నుంచి ఆరు రోజుల పాటు సింగపూర్, దావోస్ లలో పర్యటిస్తారు.
2. సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లో జరుగుతున్న 'ఫ్యూచర్ మినరల్స్ ఫోరమ్ మంత్రుల స్థాయి రౌండ్ టేబుల్ సదస్సులో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి పాల్గొంటున్నారు.
3. తెలుగు ప్రజల మూడు రోజుల అతిపెద్ద పండుగ "సంక్రాంతి" ని ఈరోజు సంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు.

**TURMERIC:**

ఈరోజు నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డును కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి... ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో పసుపు ఉత్పి త్తిని పెంచే అవకాశాలు అపారంగా ఉన్నాయని అన్నారు. పసుపు రైతుల సంక్షేమంపై బోర్డు ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని, మంచి పసుపు రకాలను అభివృద్ధి చేసి , ఎగుమతి చేయడంపై దృష్టి సారిస్తుందని అన్నారు. విలువ ఆధారిత ఉత్పత్తులు, పరిశోధన, మౌలిక సదుపాయాలు, ఎగుమతులు, ఉత్పాదకతను

పెంచే చర్యలపై బోర్డు దృష్టి సారిస్తుందని కూడా చెప్పారు. పసుపు ముఖ్యమైన , ఔషధ గుణాలపై అవగాహన కల్పించడం , దాని దిగుబడిని పెంచడం ద్వారా కొత్త మార్కెట్లలోకి వాణిజ్యాన్ని ప్రోత్సహించే అంశాలను జాతీయ పసుపు బోర్డు పరిశీలిస్తుందని గోయల్ చెప్పారు. 2023 అక్టోబర్ 1న మహబూబ్‌నగర్‌లో జరిగిన ఎన్నికల సమావేశంలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించిన సంగతి తెలిసిందే.

**MSM**

**BANDI:**

నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటుతో పసుపు పండించే రైతుల జీవితాల్లో కొత్త ఆశలు చిగురిస్తాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు.
నిజామాబాద్ పసుపు బోర్డు ప్రారంభోత్సవంలో పాల్గొన్న సంజయ్.. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం - పసుపు బోర్డును ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. కరీంనగర్‌లోని తన కార్యాలయం నుంచి - కార్యక్రమంలో పాల్గొన్న సంజయ్ - బోర్డు ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరినీ అభినందించారు.

**DESK**

**CM:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సాయంత్రం ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. రేపు ఢిల్లీలో జరిగే ఏఐసీసీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజర వుతారు. పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమై 16న ఢిల్లీ నుంచి సింగపూర్ వె ళతారు. సింగపూర్‌లో రాష్ట్రానికి పెట్టుబడులపై ముఖ్యమంత్రి - వివిధ సంస్థలతో చర్చలు జరుపుతారు. సింగపూర్‌లోని స్కిల్స్ యూనివర్సిటీతో ఒప్పందాలు కుదుర్చుకుంటా రు. అక్కడి నుంచి 19న దావోస్‌కు వె ళతారు. దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సులోరేవంత్ రెడ్డి పాల్గొంటారు.

**DESK**

**KISHAN REDDY:**

సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లో జరుగుతున్న 'ఫ్యూచర్ మినరల్స్ ఫోరమ్ మంత్రుల స్థాయి రౌండ్ టేబుల్ సదస్సులో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి పాల్గొంటున్నారు. 'గొప్ప ఒప్పందాల దిశగా' అనే ఇతివృత్తంతో జరిగే ఈ సదస్సులో ఖనిజ వనరుల అభివృద్ధిపై వివిధ దేశాల మధ్య విస్తృత చర్చలు జరుగుతాయి. ఈ సందర్భంగా వివిధ దేశాల గనుల మంత్రులతో ద్వైపాక్షిక సమావేశాల్లో కూడా కిషన్ రెడ్డి పాల్గొంటారు. సౌదీ అరేబియా ప్రభుత్వం ఫలవంతమైన చర్చల ద్వారా ప్రపంచంలోని ఖనిజ సంపదను పెంచే లక్ష్యంతో గత మూడు సంవత్సరాలుగా ఈ సదస్సును నిర్వహిస్తోంది. వివిధ దేశాల మంత్రులు , కంపెనీల సీఈవోలు సదస్సులో పాల్గొంటున్నారు.

**MSL**

**PM-MAUSAM:**

దేశాన్ని వాతావరణానికి అనుకూలమైన , వాతావరణ-స్మార్ట్ దేశంగా మార్చడానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు మిషన్ మౌసమ్‌ను ప్రారంభించారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో భారత వాతావరణ శాఖ 150వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల సందర్భంగా దీనిని ప్రారంభించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి ... సుస్థిరతతో కూడిన భవిష్యత్ సిద్ధమైన దేశాన్ని నిర్మించడంలో దేశ నిబద్ధతకు మిషన్ మౌసమ్ నిదర్శనమని అన్నారు. ఐఎండీ 150 ఏళ్లుగా అందిస్తున్న సేవలను మోదీ ప్రశంసించారు. ఇది దేశంలోని ఆధునిక శాస్త్ర, సాంకేతిక విధానంలో అద్భుతమైన అధ్యాయమని అభివర్ణించారు. 'అందరికీ ముందస్తు హెచ్చరిక ' కార్యక్రమం ఇప్పుడు 90 శాతానికి పైగా జనాభాకు సమాచారాన్ని చేరవేస్తోందని ప్రధానమంత్రి అన్నారు. గడిచిన, రాబోయే పది రోజుల వాతావరణ సమాచారాన్ని ఎవరైనా ఎప్పుడైనా తెలుసుకోవచ్చని చెప్పారు. ఐఎండీ 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్మారక నాణేన్ని , వాతావరణ మార్పుల అనుకూలత కోసం IMD విజన్-2047 పత్రాన్ని కూడా ప్రధానమంత్రి విడుదల చేశారు.

**NSD**

**ISRO:**

ప్రముఖ శాస్త్రవేత్త - డాక్టర్ వి. నారాయణన్ ఈరోజు - అంతరిక్ష శాఖ కార్యదర్శి, స్పేస్ కమిషన్ ఛైర్మన్, ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. దాదాపు నాలుగు దశాబ్దాలుగా ఇస్రోలో సేవలందించిన నారాయణన్ - భారతదేశ ప్రతిష్టాత్మక భవిష్యత్ అంతరిక్ష యాత్రలకు మార్గనిర్దేశం చే స్తారు. ఇస్రోకి ఫలవంతమైన, విజయా లందించిన డా. సోమనాథ్ స్థానంలో డాక్టర్ వి. నారాయణన్ నియమితులయ్యారు.

PN

**SANKRANTI:**

తెలుగు ప్రజల మూడు రోజుల అతిపెద్ద పండుగ "సంక్రాంతి" ని ఈరోజు సంప్రదాయబద్ధంగా , ఆనందోత్సహాలతో జరుపుకుంటున్నారు . పట్టణ ప్రాంతాలకు చెందిన కుటుంబ సభ్యులు వేడుకల్లో పాల్గొనడంతో గ్రామాల్లో సందడి నెలకొంది. నూతన వస్త్రాలు ధరించి ఆలయాలను సందర్శించి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొం టున్నారు. సంక్రాంతి సంప్రదాయాన్ని పురస్కరించుకుని పలు చోట్ల ముగ్గుల పోటీలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విందులు , వినోదాలతో వేడుకలు సంబురంగా జరుగుతున్నాయి . హైదరాబాద్‌లోని శిల్పారామంలో జరిగిన సంక్రాంతి వేడుకలకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరుగుతున్న పతంగుల పండుగకు ఔత్సాహికులు రంగురంగుల గాలిపటాలు ఎగురవే స్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్రాంతి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా , ఈరోజు సాయంత్రం శబరిమల కొండల్లో మకరజ్యోతి దర్శనం కోసం లక్షలాది మంది ప్రజలు బారులు తీరుతున్నారు.

DESK

**KITE:**

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌లో - స్పైడర్ మ్యాన్, కాంతారా, రూస్టర్స్ షార్క్ లు, గొరిల్లాలు, కార్లను పోలిన పతంగులు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ

ఉత్సవంలో 19 దేశాల నుండి 47 మంది అంతర్జాతీయ ప్రొఫెషనల్ కైట్ ప్లేయర్‌లు, 14 రాష్ట్రాల నుండి 54 మంది జాతీయ ప్రొఫెషనల్ కైట్ ప్లేయర్‌లు హాజరయ్యారు. 700 స్టాల్స్ లో 1,500 రకాల మిఠాయిలు అందుబాటులో ఉన్నాయి. తెలంగాణ , కేరళ, మహారాష్ట్ర, పంజాబ్, గుజరాత్, తదితర రాష్ట్రాలకు చెందిన మహిళలు - సంప్రదాయ వంటకాలతో సహా వివిధ రకాల వంటకాలను అందించే ఫుడ్ కోర్టు స్టాళ్లను ఏర్పాటు చేశారు.

**PTC, HYD**

**NUMAISH:**

హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరుగుతున్న అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన-నుమాయిష్‌కు అద్భుతమైన స్పందన కనిపిస్తోంది. సందర్శకుల భద్రత కోసం పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ముగ్గురు ఏసీపీలు , తొమ్మిది మంది ఇన్‌స్పెక్టర్లతో పాటు బాంబ్ స్క్వాడ్ బృందాలు చురుగ్గా పర్యవేక్షిస్తున్నాయి. దేశ వ్యాప్తంగా పేరెన్నికగన్న వస్త్రాలు, గృహోపకరణాలు, డ్రై ఫ్రూట్స్ తో కూడిన అనేక స్టాల్స్ అందుబాటులో ఉన్నాయి. పిల్లల ఆట స్థలాలు , వినోదభరితమైన ప్లేజోన్‌లు , వివిధ రకాల స్టాళ్లు నుమాయిష్‌లో ప్రత్యేక ఆకర్షణలు గా నిలిచాయి . ఈనెల 3న ఎగ్జిబిషన్ ప్రారంభమైనప్పటి నుంచి దాదాపు 2 వేల స్టాల్స్ ఏర్పాటు చేశారు. వివిధ రాష్ట్రాలకు చెందిన వ్యాపారులు తమ ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శిస్తున్నారు. కేరళ , తమిళనాడు వంటకాలకు ఆదరణ పెరుగుతోంది. హైదరాబాదీలతో పాటు ఇతర జిల్లాల నుంచి కూడా పెద్ద ఎత్తున ప్రజలు హాజరవుతున్నారు. ఈ ఎగ్జిబిషన్ ఫిబ్రవరి 15 వరకు కొనసాగుతుంది.

**DESK**

**PADDY:**

మంచిర్యాల జిల్లాలో 319 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా లక్షా 59 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని , ఇందులో 41 వేల 675 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ తెలిపారు. 12

వేల 127 మంది రైతుల ఖాతాల్లో మద్దతు ధరగా 11 వందల 66 కోట్ల 24 లక్షల రూపాయలను జమ చేశామని , ఆయా ప్రాంతాల్లో కొనుగోళ్లు పూర్తికావడంతో 319 కేంద్రాలు మూసివేశామని చెప్పారు. జిల్లాలో 30 రైస్ మిల్లులకు సీఎంఆర్ దిగుమతికి అనుమతి లభించింది.

**PTC, MNCL**

**REGIONAL NEWS EVENING BULLETIN DATED 14th JANUARY 2025**
**ALL INDIA RADIO : HYDERABAD**

**JNR:BSR** **PAGE NO. 01.**

**C M**:

Chief Minister Revanth Reddy left for Delhi this evening. He will attend the inauguration ceremony of the AICC office in Delhi tomorrow. He will meet several Union Ministers and leave for Singapore from Delhi on 16th. In Singapore, the Chief Minister will hold talks with various agencies on investments for the State. Contracts will be signed with the Skills University in Singapore. He will leave for Davos on 19th. He will attend the Annual Conference of the World Economic Forum in Davos. 06

DESK

**S U R V E Y**:

In light of the State Government's decision to provide Rythu Bharosa, Nirmal District Agriculture Officer Anji Prasad said 18 villages across district will be selected and a survey of crops will be conducted on an experimental basis in 13,872 acres of land. Summer crops are being cultivated in 3.06 lakh acres across the district, he said. 04 PTC-NRML

**PM – MAUSAM**

Prime Minister Narendra Modi today launched Mission Mausam to make the country a weather-ready and climate-smart nation. The launch took place during the celebrations of the 150th Foundation Day of the India Meteorological Department (IMD) at Bharat Mandapam in New Delhi.Speaking on the occasion, the Prime Minister said that Mission Mausam is a testament to India's commitment to building a sustainable and future-ready nation. Modi praised the IMD's 150-year journey, describing it as a glorious chapter of modern science and technology in the country. Prime Minister Modi highlighted that the 'Early Warning for All' initiative now covers over 90 per cent of the population. He noted that anyone can access weather information for the past and upcoming ten days at any time.Prime

Minister Narendra Modi released Commemorative coin to mark the 150 years of IMD. He also released the IMD Vision-2047 document for weather resilience and climate change adaptation. 12
NSD

T & U:22

**REGIONAL NEWS EVENING BULLETIN DATED 14th JANUARY 2025**
**ALL INDIA RADIO : HYDERABAD**



**TURMERIC :**

The National Turmeric Board was inaugurated in Nizamabad today by Union minister of commerce and industry Piyush Goyal through video conference from Delhi. He said that there is immense potential of increasing productivity of turmeric in Andhra Pradesh and Telangana. He also said the board will give special attention to the welfare of turmeric farmers, develop good varieties and focus on its export. He said that the board will focus on creating value-added products, research, infrastructure, export destination, and measures to increase productivity. Goyal said that the National Turmeric Board will also look into creating awareness on the essential and medicinal properties of turmeric, ways to increase its yield and boost logistics and supply chain to foster trade into newer markets. It is to be noted that the creation of the National Turmeric Board was announced by Prime Minister Narendra Modi on October 1, 2023, during an election meeting at Mahabubnagar.
12 MSM

**WRESTLING :**

The 25th Hyderabad Kesari Wrestling Championships 2025 is all set to take place at Barkas Playground between January 23 and January 26. Around 100 wrestlers from across Telangana are expected to participate in the in different categories. On January 23, the participants will attend selections, and next day onwards Bal Kesari, under 17 and under 19 category competitions will be held. The main event 'Hyderabad Kesari' title category will be held on January 26. 06
DESK

**KISHAN REDDY**

Union Minister for Coal and Mines G Kishan Reddy is participating in the 'Future Minerals Forum Ministerial Level Round Table Conference' in Riyadh, the capital of Saudi Arabia. The summit, which is being held with the theme 'Towards greater agreements', will have wide-ranging discussions between various countries on the development of mineral resources. On this occasion, Kishan Reddy will also

participate in bilateral meetings with the mines ministers of various countries. The saudi arabian government has been organizing the conference for the past three years with the aim of leveraging the mineral wealth of the world through fruitful discussions. Ministers of various countries and CEOs of companies are participating in the conference. 09

T:49 MSL



**NUMAISH**:

The All India Industrial Exhibition-Numaish, being held at the Nampally Exhibition Ground in Hyderabad, is receiving an excellent response. Police have implemented strict security measures to ensure the safety of visitors. Bomb squad teams, along with three ACPs and nine inspectors, are actively monitoring the premises. A wide range of sarees, churidars, household appliances, and dry fruits, which are well-known across the country, are available. Children's playgrounds, fun playzones and a variety of stalls are special attractions at Numaish. Around 2,000 stalls have been set up since the exhibition started on the 3rd of this month. Traders from various states are showcasing their products here. The cuisines of Kerala and Tamil Nadu are gaining popularity. Along with Hyderabadis, people from other districts are also attending in large numbers. The exhibition will continue until February 15. 11

DESK

**P A D D Y** :

Mancherial district additional collector Sabawat Motilal said that one lakh 598 metric tonnes of paddy has been procured through 319 paddy procurement centres in mancherial district. Of this, 41,675 metric tonnes of fine grain has been procured. Rs 166.24 crore has been deposited in the accounts of 12,127 farmers as support price. He said 319 centres have been closed down after the completion of purchases in these areas. Permission has been issued for import of CMR to 30 rice mills in the district. 06

PTC-MCRL

**BANDI**:

Union Minister of State for Home Affairs, Bandi Sanjay Kumar today stated that the establishment of the Turmeric Board in Nizamabad would bring new hope to the lives of farmers cultivating turmeric. Participating virtually in the inauguration of the Nizamabad Turmeric Board, Sanjay mentioned that staying true to its promise, the BJP government under the leadership of Prime Minister Narendra Modi established the Turmeric Board. Sanjay who joined the event from

his office in Karimnagar congratulated everyone who contributed to the establishment of the board. 07 T & U:73 DESK

**REGIONAL NEWS EVENING BULLETIN DATED 14th JANUARY 2025**
**ALL INDIA RADIO : HYDERABAD**



**<u>D A Y</u> :**

Veterans Day Celebration 2025 culminated with a grand conclave at Secunderabad today. The celebration was organised under the aegis of Telangana & Andhra Sub Area (TASA) which included a job Fair, Medical Camp and Veterans Outreach programme for resolution of their grievances from 10th of this month. These events were attended by more than 2000 Ex-Servicemen during these four days. The two days outreach with Veterans for Redressal of Grievances was also well subscribed and more than 1500 Ex-Servicemen availed benefits in terms of, on the spot resolution of their Grievances. In today's programme 20 Veer Naris were felicitated by Shyamanjali Misra, Chairperson Family Welfare Organisation, TASA, a key note address by Major General Ajay Misra, General Offer Commanding TASA. 10 P N

**<u>SANKRANTHI</u> :**

The three-day largest festival of Telugu people "Sankranthi" was celebrated today with traditional fervour and enthusiasm. Villages are buzzing with activities as family members from urban areas joined in the festivities. People dressed in new clothes visited temples and participated in cultural programmes. Traditional cultural programmes have been organised in many places in keeping with Sankranthi customs along with Rangoli competitions. The celebrations were filled with feasts and entertainments. Large number of people attended Sankranthi celebrations held at Shilparamam in Hyderabad. The Kite festival at Secunderabad Parade Grounds is receiving an overwhelming response with enthusiasts flying colourful kites. Chief Minister Revanth Reddy greeted the people on the occasion of Sankranthi. Meanwhile, lakhs of people are awaiting for Makar Jyothi Darshan at Shabarimala Hills this evening. 12 DESK

<u>I S R O</u> :

Dr. V. Narayanan, Distinguished Scientist has assumed charge of Secretary, Department of Space, Chairman, Space Commission and Chairman, ISRO today.

This marks a key leadership transition for India's space program. With nearly four decades at ISRO, his leadership is set to guide India's ambitious space missions. He succeeds Dr.Somanath, who had a fruitful and successful tenure. 05 PN

T & U: 100



**WASTE MANAGEMENT :**

Officials of Sircilla Municipality in Rajanna Sircilla district have taken up Wet and Dry Waste Management programme. As many as 251 sanitation workers in 39 wards of the municipality are travelling door to door in 23 tractors and 14 autos to collect garbage. Wet and Dry Garbage is segregated and organic manure is made from wet waste. A vermi composed plant has also being set up. Municipality is selling organic manure at rupees ten per kg. According to Municipal Corporation officials, the civic body has earned rupees fifty lakh in revenue through this sale.

07 PTC-RJNSRCL

**K I T E :**

At the Kite and Sweet Festival held at the Secunderabad Parade Ground, kites resembling Spider-Man, Kantara, roosters, sharks, gorillas and cars became the center of attraction. The festival features 47 international professional kite players from 19 countries and 54 national professional kite players from 14 states. Additionally, over 1,500 varieties of sweets are available at 700 stalls. Women from Telangana, Kerala, Maharashtra, Punjab, Gujarat, and other states have set up food court stalls offering a variety of homemade delicacies, including traditional dishes. 07 PTC-HYD

**A R R E S T:**

The police have arrested three suspects who sent a threatening letter to Mahbubnagar district Jadcherla MLA Anirudh Reddy in the name of Maoists. On the 10th of this month, a letter was affixed to a house in the MLA’s native village, under the name of the Latchanna squad of the Communist Party of India (Maoist) state committee. The letter warned the MLA, his brother, and their associates to change their ways, or else they would face punishment in the people’s court. Upon investigation, district police apprehended the three suspects, who admitted to writing the letter in the name of the Maoists. SP Janaki stated that the poster was released under the name of the Maoists due to personal enmity. 09 STRINGER

**REGIONAL NEWS EVENING BULLETIN DATED 14th JANUARY 2025**

**ALL INDIA RADIO : HYDERABAD**

**JNR:BSR** **PAGE NO. 06.**

## HEAD LINES

01.Union Commerce Minister Piyush Goyal said that the National Turmeric Board in Nizamabad will develop quality varieties and focus on its exports.

02.Chief Minister Revanth Reddy left for New Delhi this evening and will embark six-day Singapore and Davos visit from 16th of this month.

03.Union Minister Kishan Reddy is participating in the Future Minerals Forum Ministerial Level Round Table Conference in Riyadh, the capital of Saudi Arabia.

04.The three-day largest festival of Telugu people Sankranthi was celebrated with traditional fervour and enthusiasm today.

## O R D E R

TURMERIC → B A N D I → C M →

KISHAN REDDY → PM-MAUSAM → I S R O →

/////BREAK//// → SANKRANTHI → K I T E →

NUMAISH → PADDY → ARREST →

WASTE MANAGEMENT→ D A Y → SURVEY →

WRESTLING → AND OTHER ITEMS ( IF ANY) →